ఐదు దశాబ్దాల తర్వాత అభివృద్ధి

పాలకుల చిత్తశుద్ధికి ప్రజల చైతన్యం తోడైంది. ప్రజల అవసరాలను ప్రభుత్వం తీర్చింది. అంతేకాకుండా సంక్షేమ పథకాల ద్వారానూ ఆదుకుంది. ఫలితంగా ఊరు మారింది. ఇంతకీ ఏమిటా ఊరు.. ఏం మారింది.. ఈ కథనంలో తెలుసుకుందాం.

- జగన్ సర్కారులో గాండ్లవారిపల్లికి మహర్దశ
- తారు రోడ్డు వేసి.. బస్సు ఏర్పాటు చేసిన వైనం
- అర్హుల ముంగిటకే ప్రభుత్వ పథకాల ఫలాలు


గాండ్లవారిపల్లి ముఖ చిత్రం


రూ.1.80 కోట్లతో గాండ్లవారిపల్లికి వేసిన తారురోడ్డు

ఊరు మారింది

అమడగూరు: చినగానిపల్లి పంచాయతీ పరిధిలోని గాండ్లవారిపల్లి కొండల నడుమ ఉంది. కర్ణాటక సరిహద్దు బాగేపల్లి ప్రధాన రహదారికి 3.2 కిలో మీటర్ల దూరంలో ఉన్న ఈ గ్రామంలో 57 కుటుంబాలు నివసిస్తున్నాయి. 50 ఏళ్లుగా సరైన సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుండేవారు. నడిచి వెళ్లాలన్నా సరైన దారి లేక గ్రామంలోనే పనులు చేసుకుంటూ కాలం గడిపేవారు. నడవలేక చిన్నపిల్లలు కూడా పాఠశాలకు వెళ్లలేక నిరక్షరాస్యులుగానే ఉండే పరిస్థితి. గతంలో ఎన్ని ప్రభుత్వాలు మారినా తమను ఎవరూ పట్టించుకోలేదనే వాదనలు ఈ గ్రామస్తుల నుంచి వినిపించేవి.

ఊహించని రీతిలో ఊరు మారింది

గత ప్రభుత్వాల విస్మరించిన గాండ్లవారిపల్లిపై వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం దృష్టి సారించింది. గ్రామ అభివృద్ధికి చర్యలు చేపట్టింది. అందులో భాగంగానే రూ 1.80 కోట్లతో బాగేపల్లి ప్రధాన రహదారిలో ఉన్న ఆకులవారిపల్లి నుంచి 3.2 కిలోమీటర్లు తారు రోడ్డు వేయించింది. గ్రామానికి కదిరి నుంచి ఆర్టీసీ బస్సు ఏర్పాటు చేసింది. ముఖ్యంగా సచివాలయ–వలంటీర్ వ్యవస్థ ఏర్పాటు చేయడంతో అర్హులైన వారికి నేరుగా ప్రభుత్వ పథకాలు వెళుతుండటంతో గ్రామస్తుల్లో చైతన్యం వెల్లువెత్తింది. గతంలో గ్రామంలో పాఠశాల ఉన్నా సరైన మార్గం లేక ఉపాధ్యాయులు వెళ్లక పిల్లలంతా వీధుల వెంబడి తిరిగేవారు. ఇప్పుడు తారురోడ్డు వేయడం, ప్రభుత్వ పాఠశాల నిర్వహణపై ప్రభుత్వం తీసుకున్న శ్రద్ధతో ఉపాధ్యాయులు విధులకు వెళ్తున్నారు. అలాగే అంగన్‌వాడీ బడి తెరవడంతో చిన్నారులు చక్కగా బడిబాట పట్టారు.

- అమడగూరు, చినగానిపల్లిలో ఉన్న ఉన్నత పాఠశాలలకు సైతం గ్రామం నుంచి ఆర్టీసీ బస్సులో 11 మంది విద్యార్థులు వెళ్తున్నారు. 30 మంది మహిళలు మూడు స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసుకున్నారు. సంఘం ద్వారా రుణాలు తీసుకుని అవసరాలకు సద్వినియగం చేసుకుంటూ సులభంగా బతుకుతెరువును సాగిస్తున్నారు.
- రైతులకు ప్రభుత్వం నుంచి అర్హత ఉన్న ప్రతి పథకమూ వలంటీర్ ద్వారా చేరుతోంది. గ్రామంలో 31 మంది లబ్ధిదారులు వివిధ రకాల పింఛన్లు పొందుతున్నారు. గతంలో కొండల మధ్యన గ్రామానికి వెళ్లాలంటేనే భయపడే పరిస్థితుల నుంచి ప్రస్తుతం రాత్రి సమయాల్లో కూడా స్వేచ్ఛగా రాకపోకలు సాగుతుండటంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో కూడా వైఎస్సార్‌సీపీ అధికారంలో ఉంటే తమ గ్రామం మరింత బాగుపడుతుందన్న ధీమా వ్యక్తం చేస్తున్నారు.

తెల్లారకనే పింఛన్

గతంలో పింఛన్ తీసుకోవాలంటే పది రోజులు కాచుకునేవాళ్లం. సెక్రటరీ రాలేదనో, సెల్‌కు సిగ్నల్స్ రాలేదనో, సర్వర్ పని చేయలేదనో ఇలా చాలా ఇబ్బందులు పడేవాళ్లం. గత నాలున్నరేళ్లుగా ప్రతి నెలా ఒకటో తేదీ వచ్చిందా తెల్లవారక ముందే వలంటీర్ ఇంటి తలుపు తట్టి పింఛన్ అందిస్తున్నారు. గ్రామానికి బస్సు ఏర్పాటు చేయడంతో సమస్యలన్నీ తీరినట్లయ్యింది.

– చంద్రమ్మ, వృద్ధురాలు, గాండ్లవారిపల్లి



రోజూ బడికెళ్తున్నా

మా ఊరికి తారురోడ్డు వేసి, ఆర్టీసీ బస్సు ఏర్పాటు చేయడంతో నేను రోజూ బడికి వెళ్తున్నా. చినగానిపల్లి ఉన్నత పాఠశాలలో చదువుతున్నా. నాతో పాటు చాలామంది విద్యార్థులు బస్సులో వెళ్లి ఆకులవారిపల్లి, అమడగూరు పాఠశాలల్లో చదువుకుంటున్నారు. బస్సు రాకతో ఊరంతా సంతోషం కనిపిస్తోంది.

– అర్జున్, 10వ తరగతి, గాండ్లవారిపల్లి



ఊరు బాగుపడింది

గతంలో కంటే ఇప్పుడు మా ఊరు బాగుంది. ప్రభుత్వం ఏం పథకాలు అమలు చేస్తున్నా వెంటనే తెలిసిపోతాయి. అర్హత ఉంటే వర్తింజేస్తున్నారు. నాకు రైతుభరోసాతో పాటుగా ఉచిత పంటల బీమా, సున్నావడ్డీ పథకాలు వర్తిస్తున్నాయి. గతంలో ఏ ప్రభుత్వమూ ఇలా ఇన్ని పథకాలు పెట్టలేదు. ఈ ప్రభుత్వంలో మా ఊరికి చాలా మేలు జరుగుతోంది.

– రాజప్ప, రైతు, గాండ్లవారిపల్లి



క్లుప్తంగా

ప్రజల చెంతకే ప్రభుత్వ సేవలు


సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

కదిరి అర్బన్: ప్రజల చెంతకే ప్రభుత్వ సేవలు అందించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చారని ఎమ్మెల్యే సిద్దారెడ్డి పేర్కొన్నారు. సోమవారం కేఎన్ పాళెంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమం ఎంపీపీ అమరనాథ్‌రెడ్డి, సర్పంచ్ రాఘవ, అగ్రి అడ్వయిజరీ బోర్డు జిల్లా కమిటీ మెంబర్ సుధీర్‌రెడ్డి, నాయకులు లింగాల మధుసూధన్‌రెడ్డి, మణికంఠనాయక్ తదితరులు పాల్గొన్నారు.

సమర్థవంతంగా విధులు

పుట్టపర్తి టౌన్: సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని ఏఆర్ ఆర్‌ఐ చంద్రశేఖర్‌కు ఎస్పీ మాధవరెడ్డి సూచించారు. తిరుపతి జిల్లా నుంచి బదిలీపై శ్రీసత్యసాయి జిల్లాకు వచ్చిన ఆర్‌ఐ సోమవారం ఎస్పీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

నేడు సాహిత్య రూపక ప్రదర్శన

కదిరి టౌన్: విశాఖపట్నం వారిచే గౌరవ పురస్కారం అందుకున్న శతావధాని బ్రహ్మశ్రీ గండ్లూరి దత్తాత్రేయ శర్మ బృందం మంగళవారం శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఆవరణంలో 'భువన విజయం' సాహిత్య రూపక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ మేరకు వారు మీడియాకు వివరాలు వెల్లడించారు.

శాంతియుతంగా ఉత్సవాలు

తాడిమర్రి: శ్రీకాటికోటేశ్వర క్షేత్రంలో మహాశివరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని ముదిగుబ్బ సీఐ కృష్ణంరాజు నాయక్ ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు. సోమవారం ఆయన ఎస్‌ఐ నాగస్వామి, సిబ్బందితో కలసి పెద్దకోట్ల, దాడితోట గ్రామాల్లోని పోలింగ్ బూతులు, దాడితోట సమీపంలోని పుల్లట్ల కనంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును తనిఖీ చేశారు. సీఐ మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్నందున వాహనాల్లో మద్యం, డబ్బు తదితర వస్తువులు, సకురుకులు అక్రమంగా రవాణా జరగకుండా 24 గంటలూ అప్రమత్తంగా ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం ఆయన శ్రీకాటికోటేశ్వర క్షేత్రం, చిల్లవారిపల్లి గ్రామాల్లో పర్యటించారు. మహాశివరాత్రి సందర్భంగా ఆలయంలో రెండు రోజుల పాటు నిర్వహించే ఉత్సవాలపై కమిటీ సభ్యులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం ఆయన దాడితోటలో గ్రామస్తుల సమావేశంలో పాల్గొని గొడవల జోలికెళ్లరాదని సూచించారు.

పేదల పక్షపాతి జగన్

తనకల్లు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పేదల పక్షపాతి అని వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మక్బూల్ అహ్మద్ పేర్కొన్నారు. టి.సదుంలో సోమవారం వైఎస్సార్‌సీపీ సీఈసీ సభ్యుడు పూల శ్రీనివాసులురెడ్డితో కలిసి మక్బూల్ పర్యటించారు. సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి ప్రజలందరూ అండగా ఉండి గెలిపించాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామంలో నిర్మించిన రామాలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. మారెప్పగారిపల్లిలో నిర్మాణంలో ఉన్న మసీదును పరిశీలించారు. కార్యక్రమంలో నాయకులు రెడ్డిపీరా, రేవంత్‌రెడ్డి, గౌస్‌పీర్, నజీర్, చిన్నపరెడ్డి, రెడ్డెప్ప, గోవిందు, దస్తగిరి, కొండా మల్లికార్జున, ముస్తఫా, కొండా మల్లికార్జున, బాబాఫకృద్దీన్, రాధాకృష్ణ, చాంద్‌బాషా, సుధాకర్, రహంతుల్లా, మహేశ్వర్‌రెడ్డి, మబ్బు మోహన్‌రెడ్డి, రమణారెడ్డి, శ్రీరాములు, రమణప్పనాయుడు తదితరులు పాల్గొన్నారు.

బస్సు ఢీకొని ఒకరికి గాయాలు

తాడిమర్రి: పిన్నదరికి చెందిన తలారి ముత్యాలు సోమవారం సాయంత్రం ద్విచక్రవాహనంపై పొలం వద్దకు వెళ్తుండగా ప్రైవేట్ పాఠశాల బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో ముత్యాలుకు కాలు విరిగింది. విషయం తెలుసుకున్న ముత్యాలు కుటుంబ సభ్యులు బస్సు డ్రైవర్‌తో వాగ్వాదానికి దిగారు. ఎస్‌ఐ నాగస్వామి సంఘటన స్థలానికి చేరుకుని.. బాధితుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

డిజిటల్ బోధనకు శ్రీకారం


డిజిటల్ విద్యా బోధన చేస్తున్న దృశ్యం

ధర్మవరం రూరల్: ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు డిజిటల్ బోధన చేస్తున్నట్లు గొట్లూరు ఎంపీపీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు. సోమవారం గొట్లూరు ఎంపీపీ స్కూల్‌లో డిజిటల్ బోధనకు శ్రీకారం చుట్టారు. హెచ్‌ఎం మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన విద్యా సంస్కరణలు ప్రాథమిక స్థాయి నుంచే విద్యా విలువలు కాపాడే విధంగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణమ్మ, కృష్ణవేణి, పద్మావతమ్మ, బత్తిని మురళీకృష్ణ, రమీజాబీ, వెంకటరమణ, చంద్రమౌళిరెడ్డి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ వారి మాయమాటలు నమ్మొద్దు


మహిళలతో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

బత్తలపల్లి: ఎన్నికలు సమీపిస్తుండటంతో టీడీపీ నాయకులు చెప్పే మాయమాటలను నమ్మి మోసపోవద్దని ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ప్రజలకు సూచించారు. సోమవారం మాల్యవంతంలో ఎమ్మెల్యే పర్యటించారు. ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా పేదలందరికీ సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని అన్నారు. టీడీపీ ఎన్నికల గిమ్మిక్కులను ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దన్నారు., ప్రజల వద్దకే పాలన కొనసాగించేందుకు మరోమారు వైఎస్సార్‌సీపీని ఆశీర్వాదించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ బగ్గిరి త్రివేణి, వైస్ ఎంపీపీలు సాకే పార్వతి, గజ్జెల వెంగళరెడ్డి, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యవర్గసభ్యులు కమతం ఈశ్వరయ్య, జిల్లా అధికార గుర్రం శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, మాజీ కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, సర్పంచులు చెడిపోతుల గోపాల్, అక్కిం దామోదర్, ఎంపీటీసీ తప్పెట ఆంజనేయులు, కోటి నరేష్‌కుమార్, మాజీ సర్పంచులు గొల్లపల్లి నరసింహారెడ్డి, ముష్టూరు నరసింహారెడ్డి, ఉప సర్పంచు లక్ష్మీనారాయణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణాలకు ఎమ్మెల్యే విరాళం

ధర్మవరం రూరల్: పట్టణంలోని ఏడో వార్డులో గంగమ్మ ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సోమవారం రూ.50వేలు విరాళంగా అందజేశారు. అదే విధంగా బత్తలపల్లి మండలం నెత్తివారంపల్లిలో శ్రీరామ లింగేశ్వరస్వామి దేవాలయ నిర్మాణానికి రూ.50వేలు ఇచ్చారు. ఈ మొత్తాలను ఎమ్మెల్యే తన స్వగృహంలో అందజేశారు.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ


బుక్కపట్నంలో కృష్ణమూర్తిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

పుట్టపర్తి: ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన వారి కుటుంబాలను ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. మండల కేంద్రమైన బుక్కపట్నంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు పెనుజూరి కృష్ణమూర్తి సతీమణి, మండల ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు మహేశ్ తల్లి శ్రీమతి (75) ఇటీవల చనిపోయారు. ఎమ్మెల్యే వీరి ఇళ్లకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇదే గ్రామానికి చెందిన కురుబ చంద్రశేఖర్(42) ఆదివారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఇతడి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే ఓదార్చారు. ఇదే గ్రామానికి చెందిన హిదయతుల్లా (30),రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పార్టీ ముఖ్య కార్యకర్త బాల చెన్నుడు(32), జిక్రియా ఇటీవల మృతి చెందారు. వీరి కుటుంబాలను కూడా పరామర్శించి, అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. సీనియర్ నాయకుడు సూరా భాస్కర్‌రెడ్డి ఇంటికి ఎమ్మెల్యే వెళ్లి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. రోడ్డు ప్రమాదంలో కాలు విరిగిన మహబూబ్ పీరాను పరామర్శించారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, జిల్లా అగ్రీ అడ్వైజరీ బోర్డు చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, మండల మైనార్టీ కన్వీనర్ కదీర్, లాయర్ నాగమల్లీశ్వర్‌రెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షుడు మాధవరెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు తల్లం మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

రూ. 2.10 కోట్లతో రోడ్ల మరమ్మతులు

- నీరు పారిశుద్ధ్యం, వీధి దీపాలకు ప్రాధాన్యత
- పుట్టపర్తి కౌన్సిల్‌లో ఆమోదం


మాట్లాడుతున్న చైర్మన్ తుంగ ఓబులపతి

పుట్టపర్తి రూరల్: మున్సిపాలిటీ పరిధిలో రూ.2.10 కోట్ల నిధులతో రోడ్ల మరమ్మతులు చేయనున్నట్లు చైర్మన్ తుంగ ఓబులపతి తెలిపారు. సోమవారం పుట్టపర్తి పురపాలక సంఘం అత్యవసర కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. కమిషనర్ అంజయ్య ఆధ్వర్యంలో చైర్మన్ అధ్యక్షతన కౌన్సిల్ సభ్యులు 13 ప్రతిపాదనలకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. చైర్మన్ మాట్లాడుతూ వేసవి సమీపిస్తున్న తరుణంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అన్ని వీధుల్లో వీధిదీపాలు వెలిగేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ఎక్కడా పారిశుధ్య సమస్య తలెత్తకూడదన్నారు. తారురోడ్డు నిర్మాణాలు, దెబ్బతిన్న రోడ్లు, గుంతలు ఏర్పడ్డ చోట తక్షణం మరమ్మతులు చేపట్టాలన్నారు. పుట్టపర్తి హనుమాన్ సర్కిల్ వద్ద హోమియోపతి ఆస్పత్రి నుంచి సాయి విద్యానికేతన్ స్కూల్ వరకు రూ.18.50 లక్షల నిధులతో సిమెంట్ రోడ్డు వేసేందుకు ఆమోదం లభించిందన్నారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం వెయ్యి రూపాయలు అదనంగా పెంచిన జీతభత్యానికి సంబంధించి రూ. 1.8 లక్షలు సాధారణ నిధులు ఖర్చు చేయడానికి, మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డుల పరిధిలో ఉన్న విద్యుత్ మోటార్లు పంపుసెట్లు, ఇతర విద్యుత్ పరికరాల కోసం 5.50 లక్షలు, వీధిలైట్ల ఏర్పాటుకు రూ. 5.50 లక్షలు నిధులు ఖర్చు చేసేందుకు కౌన్సిల్ ఆమోదం లభించిందన్నారు. సమావేశంలో ఉపాధ్యక్షురాలు శ్రీలక్ష్మి, కౌన్సిల్ విప్ సాయి గీత, సభ్యులు బీడుపల్లి లక్ష్మీదేవి, లక్ష్మీపతి, పరశురాం నాయక్, లింగాల కవిత, పవన్ కుమార్, భాస్కర్‌రెడ్డి, కో ఆప్షన్ మెంబర్ రఫీ, అధికారులు పాల్గొన్నారు.

నేడు సీసీ రోడ్డు ప్రారంభం

గాండ్లపెంట: పోతవాండ్లపల్లిలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును మంగళవారం ప్రారంభించనున్నారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి హాజరవుతున్నట్లు వైఎస్సార్‌సీపీ కన్వీనర్ గజ్జల రవీంద్రారెడ్డి సోమవారం తెలిపారు.

నేడు మండలంలో మక్బూల్ పర్యటన

ఎన్‌పీకుంట: వైఎస్సార్‌సీపీ కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహ్మద్ మంగళవారం ఎన్‌పీకుంట మండలంలో పర్యటించనున్నట్లు మండల కన్వీనర్ కొత్తరంగారెడ్డి, సీనియర్‌నాయకుడు బాలకృష్ణనాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 గంటలకు గౌకనపల్లి పంచాయతీ కమ్మగుట్టపల్లిలో నాయకులు, కార్యకర్తలతో నిర్వహించే ఆత్మీయ కలయికలో ఆయన పాల్గొంటారని, అక్కడి నుంచి టీఎస్ పల్లి, మరికొమ్మదిన్నె పంచాయతీలతో పాటు మరికొన్ని గ్రామాల్లో పర్యటిస్తారని తెలిపారు.

ఆకట్టుకున్న సంగీత కచేరి


సంగీత కచేరి నిర్వహిస్తున్న దృశ్యం

ప్రశాంతి నిలయం: సత్యసాయి హయ్యర్ సెకండరీ పాఠశాల విద్యార్థులు సోమవారం సత్యసాయి మహాసమాధి చెంత సత్యసాయికి కృతజ్ఞత తెలుపుతూ నిర్వహించిన సంగీత కచేరి ఆకట్టుకుంది. అనంతరం మహా సమాధిని దర్శించుకున్నారు.

16న మండల సర్వసభ్య సమావేశం

బత్తలపల్లి: మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం ఈ నెల 16న ఉదయం 10 గంటలకు ఎంపీడీఓ కార్యాలయంలో జరగనుంది. ఎంపీపీ బగ్గిరి త్రివేణి అధ్యక్షతన జరిగే సమావేశానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు ప్రగతి నివేదికలతో రావాలని ఎంపీడీఓ శివనాగప్రసాద్ సూచించారు.

దైవ కార్యక్రమాలకు విరాళం

ముదిగుబ్బ(ధర్మవరం రూరల్): ముదిగుబ్బలోని మజీద్-ఎ-ఖుబా నిర్మాణానికి తన తల్లి పేరిట నెలకొల్పిన చాంద్‌బీ మెమోరియల్ ట్రస్టు ద్వారా నాగారెడ్డిపల్లికి చెందిన లయన్ పి.ఖాసీం ఖాన్ రూ.50 వేల చెక్కును సోమవారం విరాళంగా అందజేశారు. అదే విధంగా కదిరి సమీపంలోని ముత్యాలచెరువు గ్రామంలో ఉన్న వృద్ధాశ్రమానికి రూ.25వేల చెక్కును నిర్వాహకుడు బయపరెడ్డికి ఇచ్చారు.

వైఎస్సార్‌సీపీ కార్యకర్త మృతి

నల్లచెరువు: మండల కేంద్రానికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త చెన్నా నాగరాజు (65) అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న కదిరి నియోజకవర్గ సమన్వయకర్త మక్బూల్ అహ్మద్ గ్రామానికి నాగరాజు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.రూ.10వేల ఆర్థికసాయం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ యూసుఫ్, ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి, అక్బర్, పార్టీ మండల కన్వీనర్ బట్టి హైదర్‌వలి పాల్గొన్నారు.

పాఠశాలకు ప్రింటర్ వితరణ

ఎన్‌పీకుంట: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు విజయ బ్యాంకు విశ్రాంత అధికారి సి.ఎం.గంగిరెడ్డి జిరాక్స్ కం ప్రింటర్‌ను వితరణ చేశారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

ధర్మవరం అర్బన్: పట్టణంలోని కేతిరెడ్డి కాలనీకి చెందిన నీలూరి రామాంజినేయులు (50) ఆర్థిక ఇబ్బందులతో మనస్తాపం చెంది సోమవారం ఆత్మహత్య చేసుకున్నాడు. హిందూపురం రైల్వే హెడ్‌కానిస్టేబుల్ ఎర్రిస్వామి, స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. రామాంజనేయులు మగ్గం నేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడు. కుటుంబ అవసరాలు, మగ్గాల కోసం రూ.3.50లక్షల దాకా అప్పులు చేశాడు. సంపాదన కుటుంబ పోషణకే సరిపోతుండటంతో అప్పులు ఎలా తీర్చాలో తెలియక మనోవేదనకు గురయ్యాడు. సోమవారం తెల్లవారుజామున కేతిరెడ్డి కాలనీ సమీపంలోని రైలుకిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. రైల్వే కీమెన్ హిందూపురం రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. రైల్వే హెడ్‌కానిస్టేబుల్ ఎర్రిస్వామి సంఘటనా స్థలాన్ని పరిశీలించి, కేసు నమోదు చేశారు. .

వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యం


ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న సమన్వయకర్త బీ.ఎస్.మక్బూల్‌అహ్మద్

- సమన్వయకర్త మక్బూల్ పిలుపు

గాండ్లపెంట: ప్రజా సంక్షేమ పాలన కోసం వైఎస్సార్‌సీపీని అధికారంలోకి తేవడమే లక్ష్యంగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహ్మద్ పిలుపునిచ్చారు. సోమవారం గాండ్లపెంట మండలం గొడ్డువెలగలలో పార్టీ కన్వీనర్ గజ్జల రవీంద్రారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఆత్మీయ సభలో సమన్వయకర్త మాట్లాడారు. పాదయాత్ర– ఎన్నికల మేనిఫెస్టోలోని హామీలను 99 శాతం నెరవేర్చిన ఏకైక సీఎం జగన్ అని కొనియాడారు. సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కార్యకర్తలు కష్టపడి పనిచేయాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆంజనేయులు, ఎంపీపీ తాతం జగన్మోహన్, పార్టీ సీఈసీ సభ్యులు పూల శ్రీనివాసరెడ్డి, లీగల్ సెల్ అధ్యక్షుడు లింగాల లోకేశ్వరరెడ్డి, కదిరి నాయకులు వజ్రభాస్కరరెడ్డి, సాదిక్, షబ్బీర్, ఇక్బాల్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు రవీంద్రానాయక్, జేసీఎస్ కన్వీనర్ పోరెడ్డి చంద్రశేఖరరెడ్డి, మాజీ జెడ్పీటీసీ భాస్కరరెడ్డి, ఆర్బీకే అధ్యక్షుడు శంకర్‌నాయుడు, చలపతి, ఉత్తన్న, కృష్ణారెడ్డి, మల్లేశ్, ఆంజనేయులునాయక్ తదితరులు పాల్గొన్నారు. సమన్వయకర్తతో పాటు సీఈసీ సభ్యుడు పూలశ్రీనివాసులురెడ్డి, నాయకులు వజ్ర భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు. మక్బూల్ అహ్మద్ మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా అన్ని వర్గాలకూ పథకాలు అందించిన ఘనత సీఎం జగనన్నకే దక్కుతుందన్నారు. మండల ప్రజల చిరకాల కాంక్ష అయిన హంద్రీ–నీవా కాలువకు వారం రోజుల్లో నీరందిస్తామన్నారు. అనంతరం నాయకుల సమక్షంలో 'వైఎస్సార్ ఆసరా' చెక్కును విడుదల చేశారు. కార్యక్రమంలో మాజీ మంత్రి మహమ్మద్ షాకీర్, జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ కులశేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రామిరెడ్డి, అగ్రి బోర్డ్‌చైర్మెన్ చెన్నకృష్ణారెడ్డి, సేవాదళ్ జోనల్ ఇన్‌చార్జ్ డీకే.బాబు, సీనియర్ నాయకుడు వివేకానందరెడ్డి, రోశిరెడ్డి, విశ్వనాథరెడ్డి, రామాంజులురెడ్డి, సూరిరెడ్డి పాల్గొన్నారు.

జగనన్నను ఆశీర్వదించండి

తలుపుల: పారదర్శక పాలన అందిస్తున్న జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహ్మద్ కోరారు. తలుపుల మండలం ఓబుళరెడ్డిపల్లి సచివాలయం వద్ద జెడ్పీటీసీ గిరిధర్‌రెడ్డి, సర్పంచ్ సుమియా, దివాన్‌వలి, వైస్ ఎంపీపీ మహేశ్వరరెడ్డి అధ్యక్షతన ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.

సమన్వయకర్తతో భేటీ

ఎన్‌పీ కుంట: వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త బీఎస్ మక్బూల్‌అహ్మద్‌ను ఎన్‌పీకుంట మండల జేసీఎస్ కన్వీనర్ ఆదినారాయణరెడ్డి పలువురు నాయకులు, కార్యకర్తలతో సోమవారం కదిరిలోని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ కొత్త రంగారెడ్డి, నాయకులు బాలకృష్ణనాయుడు, వైస్ ఎంపీపీ కేశవరెడ్డి, ఎంపీటీసీ తిమ్మారెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు సుబహాన్, నాయకులు అల్లాబక్షు, వెంకటరామిరెడ్డి, శేఖర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి

తలుపుల: ఓబుల్‌రెడ్డిపల్లిలో వైఎస్సార్‌సీపీ కదిరి సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహ్మద్ ఆధ్వర్యంలో సోమవారం పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని టీడీపీ కార్యకర్తలు ప్రవీణ్, పులిగిండ్లపల్లికి చెందిన శీను, గరికపల్లికి చెందిన శ్రీనివాసులు వైఎస్సార్‌సీపీలో చేరారు.

సంక్షిప్త సమాచారం

శ్రీరాముని విగ్రహ ప్రతిష్టకు విరాళం

నల్లచెరువు: గొర్లవాండ్లపల్లిలో నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్రీరాముని విగ్రహ ప్రతిష్టకు జెడ్పీటీసీ బసిరెడ్డి అనిత, బసిరెడ్డి విశ్వనాథ్‌రెడ్డి దంపతులు సోమవారం రూ.50 వేలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు జెడ్పీటీసీ దంపతులను ఘనంగా సత్కరించారు.

విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

అమడగూరు: గొల్లపల్లికి చెందిన అనుష్క అనే ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్యాయత్నం చేసింది. గ్రామస్తులు తెలిపిన మేరకు.. అనుష్క అక్క సుస్మితతో కలిసి అమడగూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతోంది. సోమవారం ఉదయం అక్కచెల్లెల్లు కళాశాలకు బయలుదేరారు. అయితే మార్గమధ్యంలో నుంచే అనుష్క తిరిగి ఇంటికి వచ్చేసింది. తర్వాత ఏం జరిగిందో తెలియదు. రాత్రి విషపు గుళికలు మింగి, ఇంట్లోనే ఉరి వేసుకుంది. గదిలోంచి శబ్దం రావడంతో బయట ఉన్న సుస్మిత కిటికీలోంచి చూడగా ఉరికి వేలాడుతున్న చెల్లి కనిపించింది. వెంటనే గదిలోకి వెళ్లి ఆమెను కిందకు దింపి.. 108 వాహనంలో కదిరి ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం బత్తలపల్లి ఆర్డీటీ ఆస్పత్రికి తరలించారు.

ఉత్సాహంగా వక్తృత్వ పోటీలు

పుట్టపర్తి: కొత్తచెరువు మండలం కేశాపురం ఉన్నత పాఠశాలలో సోమవారం మండల స్థాయి వక్తృత్వ పోటీలు ఉత్సాహంగా సాగాయి. పాముదుర్తి ఫౌండేషన్ చైర్మన్ రెడ్డివారి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించారు. 9, 10 తరగతులు చదివే విద్యార్థులు పాల్గొన్నారు. బండ్లపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన సాత్విక్ ప్రథమ, కొత్తచెరువు బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని అమ్మాజాన్ ద్వితీయ, కేశాపురం ఉన్నత పాఠశాల విద్యార్థిని రెడ్డి చైత్ర తృతీయ స్థానాల్లో నిలిచారు. కార్యక్రమంలో జిల్లా అగ్రి అడ్వైజరీబోర్డు చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, హెచ్‌ఎం రియాజ్, ఉపాధ్యాయులు చెన్నకృష్ణారెడ్డిరెడ్డి, మండల కన్వీనర్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

తహసీల్దార్ల బాధ్యతల స్వీకరణ

కదిరి టౌన్/గాండ్లపెంట/ఓడీ చెరువు/ అమడగూరు: బదిలీపై వచ్చిన పలువురు తహసీల్దార్లు విధుల్లో చేరారు. సోమవారం కదిరి నూతన తహసీల్దార్‌గా వి.పుల్లారెడ్డి బాధ్యతలు చేపట్టారు. గాండ్లపెంట తహసీల్దార్‌గా డి.శ్రావణి, ఓడీచెరువు తహసీల్దారుగా కె.ఖాజాబీ, అమడగూరు తహసీల్దార్‌గా రామనాథరెడ్డి బాధ్యతలు స్వీకరించారు.

ఓడీచెరువులో నేడు 'ఆసరా' సంబరాలు

ఓడీచెరువు : మండల కేంద్రం ఓడీచెరువులో 'వైఎస్సార్ ఆసరా' నిర్వహించనున్నారు. పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి హాజరవుతారని మార్కెట్‌యార్డు చైర్మన్ శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్‌సీపీ కన్వీనర్ రాజునాయుడు తెలిపారు. ఓడీచెరువు, నల్లమాడ, అమడగూరు మండలాల స్వయం సహాయక సంఘాల మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా 'ఆసరా' సంబరాల ఏర్పాట్లను జెడ్పీటీసీ కుర్లి దామోదర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ అనుబంధ మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి షామీర్‌బాషా, అగ్రి బోర్డు చైర్మన్ లక్ష్మీరెడ్డి, బూత్ లెవెల్ మేనేజర్ గోవర్ధన్‌రెడ్డి, టౌన్ కన్వీనర్ కోళ్ళ కృష్ణారెడ్డి నాయకులు భాస్కర్‌రెడ్డి, వెంకటరెడ్డితో కలిసి వారు పర్యవేక్షించారు.

రేపు 'ఆసరా' సమావేశం

బత్తలపల్లి: 'వైఎస్సార్ ఆసరా' నాలుగో విడత సొమ్ము విడుదలను పురస్కరించుకుని ఈ నెల 14న మధ్యాహ్నం రెండు గంటలకు స్వయం సహాయక సంఘాల మహిళలతో బత్తలపల్లిలో సమావేశం నిర్వహించనున్నట్లు ఐకేపీ ఏపీఎం సుదర్శనరాజు తెలిపారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సమావేశం బుధవారం తహసీల్దార్ కార్యాలయం ముందు జరుగుతుందన్నారు.

మహిళపై టీడీపీ నేతల దాడి

కదిరి టౌన్: మహిళపై టీడీపీ నాయకులు దాడి చేసి గాయపరిచారు. పోలీసులు తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి. భూ వివాదం నేపథ్యంలో మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రగుంట్లపల్లికి చెందిన రామలక్ష్మమ్మపై అదే గ్రామానికి చెందిన టీడీపీ వార్డు ఇన్‌చార్జ్ రాజేంద్రనాయుడు, శ్రీనివాసులు నాయుడు దాడి చేశారు. తలకు గాయం కావడంతో బాధితురాలిని ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

జోరుగా ఇళ్ల నిర్మాణాలు

కనగానపల్లి: మండల కేంద్రంలోని జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. సోమవారం జెడ్పీటీసీ మారుతిప్రసాద్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అమరనాథరెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు, హౌసింగ్ అధికారులతో కలిసి ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలోనే ఇళ్ల నిర్మాణాలన్ని పూర్తి కానున్నాయన్నారు.